సాక్షి

**04th Oct, 2019**



# జాతిపితకు ఘననివాళి

- బాపూ జయంతికి హాజరైన ప్రముఖులు
- అదరక బెదరక ముందుకు సాగాలి: గవర్నర్
- అహింసా వాది గాంధీజీ: ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్
- రాష్ట్రమంతటా గాంధీ జయంతి వేడుకలు

**జాతిపిత మహాత్మా గాంధీ 150 వ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నాయకులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, యువత ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్రోద్యమంలో గాంధీజీ నిర్వహించిన పాత్ర, ఉద్యమ సమయంలో అహింసా వాదంతో సాధించిన విజయాన్ని వక్తలు గుర్తు చేశారు.**



కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శ్రద్ధాంజలి

**భువనేశ్వర్:** జాతిపిత మహాత్మా గాంధీ 150వ జయంతిని పుర్కరించుకుని పలువురు ప్రముఖులు బుధవారం ఘన నివాళులు అర్పించారు. స్థానిక శాసనసభ ప్రాంగణంలో బాపూ



శాసన సభ ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర శ్రద్ధాంజలి ఘటించిన ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, గవర్నర్ ప్రొఫెసర్ గణేషీ లాల్ ఇతర ప్రముఖులు

విగ్రహం దగ్గర రాష్ట్ర గవర్నర్ ప్రొఫెసర్ గణేషీలాల్, ముఖ్యమంత్రి నవీన పట్నాయక్‌తో పాటు స్పీకర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు శ్రద్ధాంజలి ఘటించారు. అదరక బెదరక ముందుకు సాగాలనే పట్టుదలతో మహాత్మా గాంధీజీ జీవితం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర గవర్నర్ ప్రొఫెసర్ గణేషీ లాల్ కొనియాడారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమించిన పలు సందర్భాల్లో ఎన్నో ఎదురు దెబ్బలొడ్డి ధైర్యంతో నిరవధికంగా ముందుకుసాగారు. ఈ ఆదర్శంతో వర్ధమాన తరాలు సంస్కరణలు, సమగ్ర పురోగతి దృష్ట్యా ముందుకుసాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు. గాంధీజీ అహింసా వాదం నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శం. వర్ధమాన పరిస్థితుల్లో అహింసావాదం పట్ల చైతన్యం ఎంతైనా అవసరం. రాజ్యాంగంలో అహింస నిర్వచనానికి స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు దేశవ్యాప్తంగా అనూహ్యమైన స్పందన లభించిందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. గాంధీజీ రాజకీయ నాయకుడు కాదు. అఖండ భారత దేశం ఆవిష్కర్తగా నవీన్ పట్నాయక్ కొనియాడారు.



కాంగ్రెసు కార్యకర్తల సామూహిక పుష్పాంజలి

**గాంధేయ శైలి ఆదర్శం కావాలి**

**భువనేశ్వర్:** మహాత్మాగాంధీ జీవన శైలి యువతరానికి ఆదర్శం కావాలని స్థానిక ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.వి.రాజకుమార్ పిలుపునిచ్చారు. 150వ గాంధీ జయంతిని పురస్కరించుకుని క్యాంపస్‌లో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పరిశుభ్ర పచ్చని భారతదేశం బృహత్తర కార్యక్రమంలో క్యాంపస్ విద్యార్థులు పాత్రధారులు కావాలి. క్యాంపస్ ప్రాంగణంలో ఏర్పాటైన కార్యక్రమంలో డైరెక్టర్‌తో పాటు తోటి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది గాంధీజీకి పుష్పాంజలి ఘటించారు. స్వచ్ఛత పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు.



భువనేశ్వర్: ఐఐటీ ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం